# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 2 ఫిబ్రవరి 2024 : పేజీలు 10


## ఇష్టానుసారంగా డీకేటీ పట్టాలు ఇవ్వవద్దు

**-రెవిన్యూ డివిషనల్ అధికారి వెంకటేశ్వర్లును వినతి -శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఎన్నికల నోటిఫికేషన్ మరికొద్ది రోజుల్లో వస్తుండగా ఇప్పుడు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలనే ప్రయత్నాలను ఆపాలని శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పులివెందుల రెవిన్యూ డివిషనల్ అధికారి వెంకటేశ్వర్లును కోరారు.ఆయన గురువారం ఆయనను కలిసి,ముక్యంగా వేముల మండలం నల్లచెరువుపల్లి రెవిన్యూ పరిధిలో అనర్హులకు డీకేటీ ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారన్నారు.పేదలకు కాకుండా వైస్సార్సీపీ నాయకులు వాటిని చేజిక్కించుకోవాలని చూస్తున్నారన్నారు. గతంలో జరిగిన భూ పంపిణీలో అనర్హులకు ఇచ్చి,మళ్ళీ వాటిని రద్దు చేశారన్నారు.ఎన్నికల ముందర వీటిని అపివేయాలని కోరారు.దీనికి స్పందిస్తూ ప్రస్తుతానికి అలాంటి ఆలోచన లేదని,ఏదయినా అసైన్మెంట్ కమిటీ ద్వారానే జరుగుతుందని, మీకు తెలియకుండా ఏమీ చేయమని చెప్పారు.ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి రమణారెడ్డి పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేస్తాం : జయచంద్రారెడ్డి



4 వ

## మంచి నిర్ణయం తీసుకునే సమయం ఆసన్నమైంది



3 వ

## వైయస్ జగన్మోహన్ రెడ్డితో అభివృద్ధి సాధ్యం



4 వ



## గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం గ్రామ సచివాలయులు

**-గడప వద్దకే పాలన అందిస్తున్న సీఎం జగన్**

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపంగా జగనన్న ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు నిలు స్తున్నాయని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి మండలం లక్కిరెడ్డిపల్లి 1సచివాలయంలో ఒకే ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం,వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, డా.వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలును, లక్కిరెడ్డిపల్లి 2 సచివాలయ పరిధిలో గ్రామ సచివాలయ భవనాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి దేశంలో ఎక్కడాలేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలకు సేవలందిస్తున్నారాన్నరు.ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ ప్రయాసలు లేకుండా చేశారన్నారు.వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందచేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాలకు కోట్లాది

మిగతా 2లో

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**-కలెక్టరేట్‌లో ప్రతి విభాగం పరిశీలన**

**-రికార్డులను పటిష్టంగా నిర్వహించాలి**

**- కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** కలెక్టరేట్ ను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. కలెక్టరేట్లోని ప్రతి విభాగంలో రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టరు గురువారం జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణలతో కలిసి కలెక్టరేట్లోని అన్ని విభాగాలను, చుట్టూ పక్కల పరిసరాలను కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని ప్రతి విభాగానికి వెళ్లి అక్కడ ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు, రికార్డుల నిర్వహణ తదితరాలను పరిశీలించి. ఆ విభాగంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విభాగంలో రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఫర్నిచర్ ఎక్కడ పడితే అక్కడ ఉంచకుండా వాటిని సరిగా ఉపయోగించుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో కొన్నిచోట్ల



మిగతా 2లో

## ప్రభుత్వ ఆధార్ సెంటర్ మూత

**-50 రోజుల నుండి సాంకేతిక సమస్యలతో తెరుచుకోని వైనం**




**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రం లోని ప్రైవేటు వ్యక్తుల ఆధ్వ ర్యంలో మరియు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి ఆధార్ కార్డు యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా తెలియజేయవలసిన అవస రం లేదు పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ కార్డు కావాలి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ కార్యక్రమాలు దేనికైనా ఆధార్ కార్డు తప్పనిసరి విదేశాలకు వెళ్లాలన్న పాస్పోర్టు కోసం ఆధార్ కార్డు కచ్చితంగా ఉండాలి అంతటి ప్రాముఖ్యం కలిగిన ఆధార్ కార్డులు కోసం ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం సచివాలయాలకి అనుసంధానంగా ఆధార్ సెంటర్‌లను మంజూరు చేయడం జరిగింది అంతవరకు బాగానే ఉన్నా చెక్వేలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మూడు ఆధార్ సెంటర్లలో చిట్వేలు మినహా పోలోపల్లి ఆధార్ సెంటర్ పనితీరుపై విమర్శలు వస్తున్నాయి ఫీజులు ఎక్కువ వసూలు చేస్తున్నారని

మిగతా 2లో

## ఆకస్మిక తనిఖీ చేపట్టిన ఎస్పీ

**-రాబోయే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి**

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మైదుకూరు అర్బన్ పి.ఎస్‌ను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అర్బన్ సి.ఐ మస్తాన్ ను ఆదేశించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట మైదుకూరు డి.ఎస్పీ ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, రూరల్ సి.ఐ శ్రీనాథ్ రెడ్డి, ఎస్.ఐ గణ మద్దిలేటి మరి పోలీసులు పాల్గొన్నారు.



## ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని నల్లగుట్ట పల్లి పంచాయతీ పరిధిలోని డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు ఇంగ్లీష్ మీడియం ఐదో తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (ఎంపీసీ, బైపిసి) 2024 -25 సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్ తెలిపారు. ప్రవేశ పరీక్ష మార్చి 10వ తేదీన 2024 తేదీన జరుగుతుందని తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశానికి విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్నవారు అర్హులు అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈవిద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఏప్రాంతంలోనైనా నివసించేవారు దరఖాస్తు చేసుకోవచ్చునిఅన్నారు. ఈ సంవత్సరం ప్రవేశాలకు ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకు ఆన్లైన్ ద్వారా వెబ్సైట్లో 25,012024 నుంచి 23.02. 2024 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆన్లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9704550121 నెంబర్కు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కబడ్డీ విజేతలకి ట్రోఫీలను బహూరించిన జడ్పీ చైర్మన్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇన్ఫాంట్ జీసస్ హైస్కూల్ యందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న నేషనల్ అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు ఈరోజు ఫైనల్ రాజస్థాన్, హర్యానా మధ్య జరిగిన పోటీలలో హర్యానా జట్టు విజయం సాధించగా రాజస్థాన్ జట్టు రన్నర్‌గా నిలిచింది. ఫైనల్ లో విన్నర్ నిలిచిన హర్యానా జట్టు రన్నర్ గా నిలిచిన రాజస్థాన్ జట్టకు ట్రోఫీలను బహూరించిన లిజిల్లా పరిషత్ చైర్మన్ ఆకే పాటీ అమర్ నాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, పోలి మురళీమోహన్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డ్ నెంబర్ సిద్ధవటం యానాదయ్య, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయ బోర్డు సలహాదారుడు జేపీ రెడ్డి, సుబ్బరాజు మున్సిపల్ కమిషనర్ రాంబాబు స్పోర్ట్స్ అథారిటీ సెక్రటరీ భానుమూర్తిరాజు మిగతా పిఈటి, పీడిలు, తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథ్ శర్మకి ఘన స్వాగతం అభిమానులు



**వీరపునాయునిపల్లి మేజర్ న్యూస్:** వీరపునాయినిపల్లి మండలం పాలగిరి గ్రామంలో సాయినాథ్ శర్మకు గురువారం ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకుడు ప్రజా సేవకుడు అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందినటువంటి శ్రీ సాయినాథ్ శర్మ మండల పర్యటనలో భాగంగా సిరిగి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డప్పుల వాయిద్యములతో భారీగా బానసంచా కాలుస్తూ, పూలు చల్లుతూ సాయినాథ శర్మకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల అభిమానం వెలకట్టలేనిదని మీ ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి అనుచరులు, మండలంలోని సాయినాథ శర్మ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి : పాపిజెన్ని రామకృష్ణారెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవితం – యువతకు ఆదర్శం అనే అంశం మీద పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భూమిరెడ్డి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం ప్రాణ త్యాగంచేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వామి వివేకానందుని బోధనలు ఆచరించదగినవన్నారు. ప్రతి ఒక్కరూ తమ మీద తమకి విశ్వాసం కలిగి ఉండాలన్నారు. లక్ష్యసాధనకు వివేకానందుని వాక్కులు స్ఫూర్తి మంత్రంలాగా దోహదపడతాయన్నారు. సేవాభావాన్ని, మానవత్వాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. సాయంచేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలుపెరుగకుండా అనాథలకు, అభాగ్యులకు ఎనలేని సేవలు చేస్తూ, యువతలో మానవతా విలువలు పెంపొందించేందుకు విశేష కృషి చేస్తున్న రామకృష్ణారెడ్డిని అభినందిస్తూ యన్. ఎస్.ఎస్. పి.ఓ. డాక్టర్ బత్తుల ఏకో నారాయణ ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాలలోని 110 మంది యువతకు "స్వామి వివేకానంద జీవితం – సందేశం" పుస్తకాలను, ప్రతిభ కలిగిన యువతకు ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాతకోట శ్రీనివాస రెడ్డి, టి వెంకట సురేష్, విజయ్, శ్రీనాథ్, నరసింహా, అధ్యాపకులు యం. చంద్ర ఓబుల్ రెడ్డి, బాలవీరన్న, నరహరి, రమణనాయక్, జ్యోతి, శైలజ, నాయబ్ రసూల్ , నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆధార్ సెంటర్ మూత

**(మొదటి పేజీ తరువాయి)**సమయపాలన పాటించడం లేదని ఇటీవల కులగనను ఆధారంగా చేసుకుని ఆధార్ సెంటరు సరిగా పనిచేయడం లేదని ప్రజల చర్చించుకుంటున్నారు నగిరిపాడు లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆధార్ సెంటరు గత 50 రోజుల నుంచి సాంకేతిక సమస్యలు రావడంతో మూతబడిన విషయం మండల అధికారులకు జిల్లా ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ప్రత్యేకంగా దృష్టి సారించకపోవడం నగిరిపాడు గ్రామ ప్రజలు తీవ్రస్థాయిలో ప్రభుత్వం పై మండిపడుతున్నారు తమ ఆధార్ కార్డుకు సంబంధించి ఎలాంటి అప్డేట్స్ చేసుకోవాలన్నా కూడా చిట్వేలతో కోడూరుకో వెళ్ళవలసి వస్తున్నదని ఇది తమకు చాలా ఇబ్బందిగా ఉందని ఇప్పటికైనా స్పందించి తక్షణమే ఆధార్‌సెంటర్ను నగిరిపాడులో యధావిధిగా పనిచేసే విధంగా అధికారులు చొరవ చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు సమ్మతిగా అధికారిని వివరణ అడగగా నగిరిపాడు ఆధార్ సెంటర్ పై ఉన్నత అధికారులకు రిపోర్ట్ పంపించామని వారు వచ్చి ఆధార్ సెంటర్లో ఉన్న సాంకేతిక సమస్యలు తొలగించిన వెంటనే తిరిగి ప్రారంభమవుతుందని ఆయన తెలియజేశారు

## గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం గ్రామ సచివాలయులు

**(మొదటి పేజీ తరువాయి)** రూపాయలుతో శాశ్విత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలుగా ఉపయోగ పడుతున్నాయన్నారు. వైద్యరంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లును ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లును నియమించారన్నారు. ఈక్లినిక్‌లో 12 రకాల వైద్యసేవలు అందించడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 65 రకాల మందులతో పాటు67 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్ మెంట్ అందుబాటులో ఉంటుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటివద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపీపి అంబాబత్తిన రెడ్డయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి,ఉప మండల అధ్యక్షుడు సమరసింహారెడ్డి, సయ్యద్ అమీర్,రాజారెడ్డి, ఎంపీటీసీ దస్తగిరి లక్ష్మీనారాయణ జాకీర్ చాంద్ బాషా సచివాలయం సిబ్బంది,వార్డు వలంటియర్లు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2 నుంచి హజరత్ సయ్యద్ ఉరుసు ఉత్సవాలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**నేటి నుంచి అనగా రెండవ తేదీ శుక్రవారం నుంచి 4వ తేదీ ఆదివారం వరకు శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ మొక్కేసావల్లి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దువ్వూరు మండలంలో పరమాత్మస్వరూపులుగా పేరుపొందిన పాత దువ్వూరు నందు వెలసిన ఈ మహనీయుల కృపవలన చుట్టు ప్రక్కల గ్రామల, దీన జనుల దీర్ఘకాలిక, మానసిక రోగ, బాధలు వారి స్పర్శతో తొలగిపోవుట అందరికి తెలిసిన విషయమే. ఇప్పటికే చుట్టుప్రక్కల గ్రామాలలోనే కాక జిల్లా మరియు ఇతర రాష్ట్రాలలో కూడా వీరి భక్తాదులు వుండుట అందరికి తెలిసిన విషయమే,2 వతేదీ శుక్రవారము రాత్రి 9-00 గం?కు దర్గా ముజావరు శ్రీ పూల జబ్బారు స్వగృహము నుండి మేళ తాళాలతో ఫకీర్ల మేళాలతో పూల చాందినిని, గంథము ఊరేగింపుగా బయలు దేరి దర్గా చేరును. 3వ తేది శనివారం ఉరుసు రోజు దర్గాకు విద్యుత్ దీపాలతో అలంకరించి,దీప, ధూప, అలంకరణ, రాత్రి 6-30గం॥నుండి అన్నదాన కార్యక్రమము కలదు, రాత్రి 9-00 గంనుండి ఫకీర్ల ఖవ్వాలి కార్యక్రమం, రాత్రి 10-00గంటలకు టంగుటూరు నివాసి అచ్చుకట్ల అబ్దుల్లా (అచ్చుకట్ల హుసేన్ సాబ్) స్వగృహము వద్ద నుండి జండా బయలుదేరి ఉరేగించి తెల్లవారుజామున దర్గావద్ద చేరునుఅని కమిటీ సభ్యులు తెలిపారు. 4వ తేది ఆదివారం ఉదయం 7-00గం?కు తహల్లీమ్ ఫాతెహ ముజావరు ఇంటి నుండి కార్యక్రమము నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమము నందు గ్రామ ప్రజలు, భక్తాదులు అందరూ పాల్గొని జయప్రదము చేసి స్వామివారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము. ముఖ్య గమనిక : కార్యస్థానము ఉరుసులో అంగల్లు పెట్టువారు దర్గా ముజావర్ శ్రీ పూల జబ్బార్ గారిని సంప్రదించి తగు రశీదు పొంది అంగల్లు పెట్టుకోవలెను.

## తంబళ్లపల్లె ఎంపీడీవో కడప జిల్లాకుకు బదిలీ



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ ఎన్నికల నిబంధనలో భాగంగా కడప జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తాత్కాలిక ఇంచార్జ్ ఎంపీడీవోగా ఏవో ఆనంద్ కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్ అధికారులనుదేశించి మాట్లాడుతూ తంబళ్లపల్లి మండలంలో అభివృద్ధికోసం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సూచనలతో మండల పరిషత్ అధ్యక్షురాలు అనసూయ నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు కోటిరెడ్డి, కరీం, మండలస్థాయి అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యాలయ సిబ్బంది అందించిన సహకారం మరువలేనన్నారు. భవిష్యత్తులో సైతం ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ఇదే సహకారం అందించి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఏఈలు అశోక్,హరినాథ్, సుజాత, కార్యాలయ సిబ్బంది బాలకృష్ణ నాయక్, వివేకానంద, రహీం, నాగరాజులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలి

**(మొదటి పేజీ తరువాయి)**గోడలు వెలిసిపోయినట్లు ఉన్నాయని వాటికి పెయింటింగ్ చేయించాలని ఏఓను ఆదేశించారు. కలెక్టరేట్ చుట్టూ పక్కల పరిసరాలలో కూడా పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ నాగభూషణం, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల ప్రజా దర్బార్

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలం లోని పలు గ్రామాలలో డి.ఎస్.పి, సీఐ బాల మదిలేటి, ఎస్సై కృష్ణయ్య, ఎన్నికల సమయం దగ్గర పడుతూ ఉండటంతో తన సిబ్బందితో కలిసి మండలంలోని ప్రతి పల్లెలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎలక్షన్ సమయాల లో ఎవరైనా చిచ్చు పెట్టుకునే వారిపై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వచ్చిన వారిని దూషించిన కఠిన చర్యలు తప్పవని గ్రామస్తులకు హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎలక్షన్ కమిషన్ సాధారణ నియమావళిలో భాగంగా కొన్ని సూచనలు ఆయన వారికి వివరించారు. ఎవరైనా విభేదాలను పెంచేలా రెచ్చగొట్టడం కానీ.. కొత్తగా విభేధాలు, వైషమ్యాలు సృష్టించడం కానీ చేయరాదు. ఇది అభ్యర్థులు, పార్టీలు అందరికీ వర్తిస్తుంది. ఇతర రాజకీయ పార్టీలను విమర్శించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు, అభ్యర్థులు, పార్టీ కార్యకర్తల వ్యక్తిగత జీవితాలు, ప్రజలతో సంబంధంలేని వ్యవహారాల జోలికి పోరాదు. నిర్ధరణ చేసుకోకుండా ఇతర పార్టీలు, నాయకులు, కార్యకర్తలపై తప్పుడు ఆరోపణలు చేయకూడదన్నారు. ఎవరైనా మందు తాగి ఇష్టానుసారం వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణయ్య తెలిపారు.



## పారిశుధ్య నివారణకు చర్యలు : పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** పంచాయతీ పరిధిలోని పారిశుధ్య నివారణకు చర్యలు చేపడుతున్నట్లు ఇఓ సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎస్సీ కాలనీల్లోని డ్రైనేజీలో జేసిబి ద్వారా పూడిక పనులు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆయా పరిధిల్లో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దువ్వూరు ఎంపీడీవోగా ఎస్. సుగుణ శ్రీ

### - నంద్యాల నుంచి బదిలీపై వచ్చారు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాబోవు సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం బదిలీల కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా దువ్వూరు మండలంలో పనిచేస్తున్న ఎంపీడీవో జగదీశ్వర రెడ్డి చిత్తూరు జిల్లా గుర్రంకొండకు బదిలీపై వెళ్లారు. నంద్యాల జిల్లా నంద్యాల రూరల్ మండలంలో మండల అభివృద్ధి అధికారిగా పని చేస్తున్న ఎస్.సుగుణశ్రీ దువ్వూరు మండల అభివృద్ధి అధికారిగా గురువారం బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుగుణ శ్రీ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేసి మండల అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలను పరిష్కరించుటకు తన వంతు కృషి చేస్తానని అందరు అధికారులతో చర్చించి సమస్యలు లేకుండా పరిష్కరించి కృషి చేస్తామని తెలిపారు. ఎంపీడీవో ను కలిసిన వారిలో పిఓపిఆర్డి శివప్రసాద్, మండలంలోని పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ దర్గా స్వామీజీ ఆరాధన మహోత్సవాలు



**రామాపురం మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నీలకంఠరావుపేట సమీపంలో వెలసిన శ్రీదర్బార్ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ ఆరాధన ఉత్సవాలు శుక్ర. శనివారంలలో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం 8 గంటలకు గంగపూజ.కలశ స్థాపన. పుణ్య వాచనం. రుద్రాభిషేకం. మహా మంగళహారతి.సాయంత్రం గురుపూజ. విష్ణు సహస్ర మార్చన. మంగళహారతి. ఉంటుందన్నారు. 3వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు కలశపూజ. సద్గురు పూజ. రుద్రాభిషేకం. గణపతి. నవగ్రహ రుద్ర. సద్గురుహోమాలు. పూర్ణాహుతి మహా మంగళ మారతి. ప్రసాదము వితరణము జరుగుతుందన్నారు. సాయంత్రం పల్లకి మెరవాణి ఉత్సవాలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ బెంగళూరు వేద పండితులచే జరపబడుతుందని వారు తెలిపారు .భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరై సమర్థ సద్గురు దర్గా స్వామీజీ .దర్గా మాతాజీ. వారి దివ్య సమాధులను అనుగ్రహ ఆశీస్సులు పొంది కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## లూర్దుమాత ఉత్సవాలకు తరలిరండి

### -విచారణ గురువులు బిరుసు రాజా

**కడప మేజర్ న్యూస్:** కడప నగరంలోని మరియాపురంలో వెలసిన లూర్దుమాత తిరుణాల మహోత్సవాలు ఈనెల 10, 11 తేదీలలో కడప అపోస్తులిక పాలన అధికారి బిషప్ రెవ గాలి బాలి ఆదేశాల మేరకు నిర్వహించబడు తున్నాయని విచారణ గురువు రెవ ఫాదర్ బిరుసు రాజా తెలిపారు. గురువారం మరియాపురంలోని పాతగుడి ఆవరణంలో నిర్వహించిన మీడియా విలేకరుల సమావేశంలో ఎంపిఎస్ఎస్ఎస్ డైరెక్టర్ తలారి బాలరాజు, సహయ గురువు ఫాదర్ అరుణ్ లతో కలసి ఆయన తిరునాళ్లకు సంబంధించిన గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి నుండి లూర్దుమాత నవదిన పూజా ప్రార్థనలు సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఇందులో ఫాదర్ స్వర్ణ బర్నాల్డ్ పతాక ఆవిష్కరణతో పాటు దివ్యబలి పూజను, ఫాదర్ గాలి బోస్కో లూర్దు మాత సందేశం అందిస్తారని తెలిపారు. ఈ తిరుణాల నవదిన పూజ ప్రార్థనలో ప్రతిరోజు విశ్వాసులు పాల్గొని లూర్దుమాత ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు ఎండి ఆల్ఫోన్స్, జయపాల్, జ్యోతి రాయప్ప, చర్చి ఉపదేశి గ్రగోరి, తదితరులు పాల్గొన్నారు.



## మంచి నిర్ణయం తీసుకునే సమయం ఆసన్నమైంది

### - ఇచ్చిన మాట మేరకు జగనన్న రుణమాఫీ
### - అంబరాన్నింటిన నాలుగో విడత వైయస్సార్ ఆసరా
### - పెద్ద ఎత్తున తరలివచ్చిన పొదుపు సంఘాల మహిళలు
### - మెగా చెక్కును అందించిన ఎమ్మెల్యే రాచమల్లు



**రాజుపాళెంమేజర్ న్యూస్:** అతి సమీపంలో ఉన్న ఎన్నికల్లో మంచి నిర్ణయం తీసుకునే సమయం ఆసన్నమైందని ఇచ్చిన మాట మేరకు జగనన్న పొదుపు సంఘాల రుణమాఫీ సొమ్మును జమ చేయడం జరిగిందని ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలను ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన పొదుపు సంఘాల మహిళలతో ప్రాంగణమంతా జనసంద్రమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా అందిన ప్రయోజనాలను గుర్తుంచుకోవాలన్నారు. సహాయం చేసి మాట నిలబెట్టుకున్న వారికే వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. గడచిన కాలంలో అన్ని కుటుంబాల్లో జగనన్న ఆనందాన్ని నింపారన్నారు. గత ప్రభుత్వం లో మాటలు చెప్పి మోసం చేసిన వారిని పక్కన పెట్టి వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ ఎమ్మెల్యేను గెలిపించి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి మహిళల సాధికారికత ధ్యేయంగా మంచి పరిపాలన అందుకున్నార్నారు. సహాయం చేసే గుణం మంచి మనసున్న ప్రజలకు అండగా నిలబడి అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేసిన జగనన్నకు పట్టం కడదామని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే వైయస్సార్ ఆసరా కింద 2.69 కోట్ల మెగా చెక్కును పొదుపు సంఘాలకు అందించారు. ఈ నాలుగు విడతల్లో రాజుపాళెం మండలంలోని504 పొదుపు సంఘాలకు రుణమాఫీ కింద 10.76 కోట్లు అందించినట్లు తెలిపారు ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కేకును కట్ చేసి వైయస్సార్ ఆసరా సంబరాలను నిర్వహించారు ఇక్కడికి వచ్చిన పొదుపు సంఘాల మహిళలకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు జీరెడ్డి అంజనికుమారి,ఎంపీపీ సాత్రి సలోమి,ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, సుబ్బరత్నమ్మ ఎంపీడీవో వెంకటరెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ లావణ్య, వెలుగు ఏపిఎం జయరాజ్ వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు గుద్దేటి రాజారాం రెడ్డి, సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి, పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి ప్రజా ప్రతినిధులు మండల వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల కోసం 20 నైతిక విలువలుఅంశంపై అవగాహన సదస్సు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె లోనీ యస్. జె. యస్.యం. జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాజంపేట అధ్వర్యంలో బాలబాలికలకు నైతికవిలువల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యా యురాలు భారతి ఆధ్వర్యంలో లయన్ అబ్బుల్లా అధ్వర్యం వహించారు.పిల్లల కోసం 20 నైతిక విలువలు మీరు ప్రారంభ దశలోనే వారికి నేర్పించాలనీ అవి మీ బిడ్డను మంచి వ్యక్తిగా మార్చడానికి దోహదం చేస్తాయనీ,పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడే విభిన్న నైతిక విలువలు నేర్పించాలని వాటి గురించి అవగాహన కల్పించేలా అబ్దుల్లా ప్రసంగించారు.వేణు గోపాల్ నాయుడు మాట్లాడుతూ నైతిక విలువలు ఒక వ్యక్తి రోజువారీ ఎంపికలు చేయడంలో సహాయపడతాయనీ మరియు ఒప్పు మరియు తప్పులను నిర్ణయించే వారి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ నైతిక విలువలను పెంపొందిం చడం అనేది వ్యక్తులు మంచి మరియు చెడుల మధ్య నిర్ణయించడంలో సహాయపడుతుందను మరియు ఉన్నతమైన వ్యక్తులుగా మారడానికి వారికి మార్గ నిర్దేశం చేస్తుందన్నారు.ప్రధానోపాధ్యా యురాలు భారతిమాట్లాడుతూ ఈ విలువలు పిల్లలకు రోజువారీ సంబంధాలను పెంపొందించడానికి మరియు నిజాయితీతో కూడిన సంబంధాలను ఏర్పరచు కోవడానికి వారిని ప్రోత్సహిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.యం.డి. షఫీ, యస్. శారదా,డి. శ్రీలత,పి. శివయ్య, పి.జనార్ధన్, దండుసుబ్బారెడ్డి, కె.వి.రమణ నాయుడు, యస్.వి.రామ రాజు, యన్. అమరావతి, ఏ. శివ ప్రసాద్, యస్. ప్రభాకర్ రావు, మజ్జారి చెన్న కేశవులు, పి.యల్. యన్.వి. ప్రసాద్ రావు, పి.డి.యం. ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు, బి. శేషగిరి, దార్ల శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడేలా బడ్జెట్

### - జిల్లా ఉపాధ్యక్షురాలు బి.విజయభారతి



**వేంపల్లె మేజర్ న్యూస్:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడేలా ఉందని ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్య సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బి.విజయభారతి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వికసిత భారత్ కు మూల స్తంభాలైన మహిళలు, యువత, అన్నదాతల సాధికారత కోసం బడ్జెట్ దోహదపడుతుందన్నారు. అర్హులైన వారికి ఇళ్ల కొనుగోళ్లు, సొంతింటి నిర్మాణం కోసం హౌసింగ్ స్కీమ్ తీసుకొస్తున్నట్లు మంత్రి సీతారామన్ చేసిన ప్రకటన ఇళ్లు లేని నిరుపేదలకు సువర్ణావకాశమన్నారు. అద్దె ఇళ్లలో ఉండేవారి సొంతింటి కలను నిజం చేస్తామని, పిఎం ఆవాస్ యోజన కింద వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పడం సంతోషకరమన్నారు. ఆశ వర్కర్లు, అంగన్వాడీలకు ఆయుష్మాన్ పథకం వర్తింపు ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కు రూ. 7500 కోట్లు కేటాయింపుతో దేశ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం, రూ. 6200 కోట్లు పారిశ్రామిక ప్రోత్సాహంతో నిరుద్యోగ సమస్య నిర్మూలన, పారిశ్రామిక రంగంలో కొత్తవారికి అవకాశం కల్పించడం సంతోషకర విషయమన్నారు. అంతేకాకుండా 9 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయసు కలిగిన బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా చర్యలు తీసుకోవడం మహిళలు గర్వపడే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం అభినందనీయమన్నారు.

## ఎమ్మార్వో కు ఘనంగా సన్మానం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల తహసిల్దారుగా గత నాలుగున్నర సంవత్సరాలుగా సేవలందించి బదిలీపై తిరుపతి జిల్లాకు వెళుతున్న కార్యాలయ సిబ్బంది మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు సర్వసాధారణమని యర్రగుంట్ల ఆంగ్ల అక్షరాలలో 25వదిగా ఉన్నప్పటికీ మండలాన్ని మొదటి స్థానంలో నిలపటానికి సిబ్బందికి వీఆర్వోలు వీఆర్ఏలు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పలువురు వీఆర్వోలు మాట్లాడుతూ ఆయన నేర్పిన ఇది నిర్వహణలో ఎక్కడ పనిచేసిన తప్పులు ఒప్పులు లేకుండా చేయగలమని ధైర్యాన్ని ఇచ్చారని అందుకుఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రహంతు ల్లయ్య, డిప్యూటీ తాహశీల్దార్ తేజస్విని, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ రమణారెడ్డి, సహాయ గణంకా అధికారి చంద్ర ఓబుల్ రెడ్డి, జూనియర్ సహాయకులు వెంకటేష్, ఇతర కార్యాలయాల సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు వార్డు రెవెన్యూ సెక్రటరీలు గ్రామ సర్వేలు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### - ఇద్దరికి తీవ్ర గాయాలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** పట్టణ శివారులోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు గురువారం సాయంత్రం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డవారు వేంపల్లె మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన కిరణ్, వెలమవారిపల్లి గ్రామానికి చెందిన మరోవ్యక్తిగా స్థానికులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని స్థానిక ప్రజలు హుటాహుటిన 108 వాహనానికి సమాచారం అందించారు. గాయపడ్డ ఇద్దరు క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలను ఆరాతీసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 6న నిత్యపూజ స్వామి తలనీలాల వేలం పాట



**సిద్దవటం మేజర్ న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా భక్తులు నిత్యపూజయ్య స్వామి వారికి సమర్పించే తలనీలాల ప్రోగు హక్కుకు ఈ నెల 6వ తేదిన వేలంపాటను నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మెన్ కొండారెడ్డి, దేవాదాయ, ధర్మాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రమైన సిద్దవటం శ్రీరంగనాయకస్వామి ఆలయ ఆవరణలో నిత్యపూజ స్వామి తలనీలాల వేలం పాట జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనే పాటదారులు లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు. వేలం పాటకు సంబందించిన షరతులు వేలం పాట సమయంలో పాటదారులకు తెలుపుతామని వారు తెలిపారు.

## పాత అమృతనగర్‌లో టిడిపి నుండి వైస్సార్సీపీలోకి 100 కుటుంబాలు చేరిక

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని కొత్తపల్లి పంచాయతీ పాత అమృత నగర్ 8వ వీధిలో శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అమృత నగర్ వాసులు మూలింటి ఖాద్రి, కుండ కాంతయ్య, గుర్రం చంద్రశేఖర్ కుటుంబాలు తెలుగుదేశం పార్టీకి చెందిన దాదాపు 100 కుటుంబాలు వైఎస్ఆర్సిపి లోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదుపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగశేష రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ వార్డు మెంబర్లు మోష, లక్ష్మీనారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ జగన్మోహన్ రెడ్డితో అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఎన్నికల రణ రంగానికి సిద్ధం కరపత్రాలను నాయకులతో కలిసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలన కోసం మరో మారు వైకాపా గెలుపు కోసం కార్యకర్తలు సిద్ధం కావాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రజాపాలన కొనసాగించి ప్రజల మనిషిగా నిలిచాడని కొనియాడారు. తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నేను సైతం నా ప్రజల కోసం స్థానికంగా స్థిరపడి ముఖ్యమంత్రి స్థాయి నుండి సోదరుడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిల సహకారంతో చరిత్రలో లేని విధంగా తంబళ్లపల్లె ను అభివృద్ధి చేశానన్నారు. మన ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి గతంలో ఏనాడు ఏ నాయకుడు చేయలేదని మనం చేసిన అభివృద్ధే మన గెలుపుకు శుభ సంకేతమన్నారు. నాయ కులు, కార్యకర్తలు మనం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి మరో మారు వైకాపా ప్రభుత్వం కోసం కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు రేపన



చౌడేశ్వర, ఆరు మండలాల వైకాపా మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్క చెల్లెమ్మలకు ఆర్థిక 'ఆసరా' : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అక్క చెల్లెమ్మలకు ఆర్థిక 'ఆసరా' కల్పించేందుకే డ్వాక్రా రుణాల మాఫీ చేస్తున్నారని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని సోముల వారిపల్లె పంచాయతీ పరిధిలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ సక్రమంగా రాష్ట్రంలో అట్టడుగు వర్గాలకు మేలు చేకూర్చిన జగన్ ఎన్నికల హామీలను వందకు వందశాతం అమలు చేస్తున్నారని, గత పాలకుల్లా సాకులు చెప్పకుండా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ విడతలవారీగా చేసుకుంటూ వస్తున్నారని, వైయస్సార్ ఆసరా పేరిట ఇప్పటికే మూడు దఫాలో మెజారిటీ రుణ బంధాన్ని తొలగించిన సీఎం ఇప్పటికే చివరి విడత నిధులు జమ చేసి పూర్తిగా రుణ విముక్తులను చేస్తున్నారని ఈ విషయం డ్వాక్రా మహిళలకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీలను చెప్పింది చెప్పినట్లుగా చేస్తుండటం సంతోషించదగ్గ విషయమన్నారు. గతంలో బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు తిరిగి మరిన్ని బూటకపు హామీలతో, పొత్తులతో ప్రజల ముందుకు వస్తున్నారని ప్రజలు నిజా నిజాలు గమనించాలని, ధర్మం వైపు, న్యాయం వైపు ప్రజలు నిలవాలని, జనరంజకమైన పాలన అందించిన ప్రభుత్వాన్ని తిరిగి గెలిపిం చాలని పిలుపుని చ్చారు. ఎంపిపి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హయాంలోనే సోములవారిపల్లె పంచాయతీ అభివృద్ధి పథంలో పయనించిందని, ఎమ్మెల్యే రాచమల్లు ను హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సానబోయిన ప్రశాంతి శేఖర్, వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేస్తాం : జయచంద్రారెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలంలోని టీ సదుం పాపాగ్ని నది ఒడ్డున గల సంగమేశ్వర స్వామి ఆలయంలో గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు దాసరిపల్లి జయచంద్రారెడ్డి పూజలు నిర్వహించి అనంతరం చెన్నరాయినపల్లి సమీపంలోని చౌడేశ్వరి మాత ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ విజయానికి చేపట్టిన విజయ యాత్రలో స్థానిక గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతంతో నీరాజనాలు పలికారు. మండలంలోని తుమ్మరగుంట, నవాబు కోట పంచాయితీలలో పార్టీ గెలుపు కోసం విస్తృతంగా ప్రచార సుడిగాలి పర్యటనతో విజయ యాత్రను కొనసాగించాడు. . ఆయనకు గ్రామీణ మహిళలు ప్రస్తుత ప్రభుత్వ పాలనలో నిత్యవసర సరుకులు ధరలు, కరెంటు, బస్సు చార్జీలు, వంటగ్యాస్, డీజీలు, పెట్రోలు ధరలు ఆకాశాన్నంటి, మద్యంతో మా కుటుంబాలు సర్వనాశనం అయి అప్పుల పాలవుతున్నట్లు తెలిపారు. తమ పిల్లలు చదువుకొని ఉద్యోగాలు రాక వలస, దినసరి కూలీలుగా మారుతున్నట్లు వాపోయారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయానికి ప్రభుత్వ సబ్సిడీలు లేక వ్యవసాయ రంగం కుదేలు అయినట్లు బావురుమన్నారు. ఈ సమస్యలపై జయ చంద్రారెడ్డి స్పందించి వచ్చేది మన తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలనలో మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తంబళ్లపల్లి నియోజక వర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, రైతులకు పంట గిట్టుబాటు ధరలుతోపాటు నిరుద్యోగ సమస్య నిర్మూలనకు పరిశ్రమల ఏర్పాటు, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీని ఆదరించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలని గడపగడపలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్జల వారిపల్లెకు చెందిన నాగరాజు ఈ మధ్యకాలంలో కరెంట్ షాక్‌కు గురై మంచాన పడ్డాడు. ఆయన పరిస్థితిని స్థానిక నాయకులు గంగిరెడ్డి, భయ్యా రెడ్డిలు జయ చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన నాగరాజు పరిస్థితి పై ఆవేదన వ్యక్తం చేసి వైద్య ఖర్చుల నిమిత్తం ఆయనకు రూ10 వేలు ఆర్థిక సాయం అందించి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ఆయన దాతృత్వం పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ జయ జయ ద్వానాలు పలికారు. ఆయన వెంట టిడిపి మాజీ మండల అధ్యక్షుడు బివి రెడ్డి, సీనియర్ నాయకుడు చిన్నరాయినిపల్లి రామిరెడ్డి, అనంతపురం సుబ్బిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, జంబుగానిపల్లి వెంకటరమణారెడ్డి, రేకులకుంటపల్లి రాజారెడ్డి, శ్రీనాథ్, ఆంజనేయులు, వార్డ్ మెంబర్ అంజి, నవాబు కోట మంజు, చంద్రాయన పల్లి ఆంజనేయులు, ఆదినారాయణ రెడ్డి, పూజారి వెంకటరమణ, రామాపురం వెంకట్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గుంటుపల్లి శీను, గుంటుపల్లి యెహోవా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# టిడిపి నుంచి వైసీపీలోకి పలు కుటుంబాల చేరిక



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్రప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిని విడి ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలోకి హరిజనవాడకు చెందిన పలు కుటుంబాలు చేరారు. వీరికి ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధా రంగా పార్టీల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి ప్రజలు వైఎస్ఆర్ సీపీకి బ్రహ్మరథం పడుతు న్నారని తెలిపారు. సంక్షేప పథకాలు అమలులో ఎక్కడ కూడా కులమతాలకు, పార్టీలకు తావు లేకుండా అర్హులు అయితే చాలు ప్రతి ఒక్కరికి వారి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారందరూ కూడా పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. భూమా బ్రదర్స్ శ్రీనివాసులు, సతీష్, దివాకర్, వెంకట రమణ,బుజ్జి, శ్రీనివాసులు, సుబ్బ రాయుడు, శేఖర్,కేశవ,వెంకటస్వామి, సుబ్బ రాయుడు,పెండ్లిమర్రి రామచంద్ర, లక్ష్మీదేవి, పద్మా వతి,లక్ష్మీదేవి కుటుం బాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులుఎర్రసానిమోహన్‌రెడ్డి, సీని యర్‌నాయ కులు ఎర్రసాని రాజ గోపాల్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్‌గాజుల పల్లెసం పూర్ణం రెడ్డి,భోగాల కొం డారెడ్డి, ఎంపీటీసీ నిరంజన్‌రెడ్డి,పి. శ్రీనివాసులు రెడ్డి, పుల్లారెడ్డి, గాజులపల్లె సాయి నాథ్ రెడ్డి, చింతకుంట సాయిరాం రెడ్డి,ఎంపీపీ సురేష్ యా దవ్,మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

# పాలగిరిలో సాయినాథుడిపై పొంగిన ప్రజాభిమానం

### సత్య సాయినాథ్ శర్మకు బ్రహ్మరథం పట్టిన పాలగిరి జనం – మీ వెంటే మా పయనం సాయినాథ్‌శర్మతో పాలగిరి జనం..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గ ప్రజా నాయకుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కు కమలాపురం నియోజక వర్గం వీరపనాయుని పల్లె మండలం పాలగిరి గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. గ్రామంలో శిరిగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యం లో భారీ సంఖ్యలో అభిమానులు ఆత్మీయులు సాయి నాథ్ శర్మ ను గ్రామానికి ఆహ్వానించి ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ తనను ఎంతో ఆత్మీయతతో స్వచ్ఛందంగా గ్రామానికి ఆహ్వా నించినశిరిగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆయన వర్గీయుల గ్రామ ప్రజల అభిమానం మరువలేనిదన్నారు. నమ్మకంతో విశ్వాసంతో నా వెంట నడిచే ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా నన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని ప్రేమ అభిమానం జీవితాంతం తోడు ఉంటాయన్నారు.. గ్రామ సాయినాథ్ శర్మ వర్గ అభిమాన నాయకుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సాయినాథ్ శర్మ నాయకత్వం సేవాగుణం ఆయన విధానాలు నచ్చి తామందరంస్వచ్ఛందంగామద్దతు పలికామన్నారు. కమలాపురం నియోజకవర్గంలో గత 20 సంవత్స రాలుగా ప్రజలు అనేకమంది లీడర్లను చూశారని ఇప్పుడు కొత్త నాయకత్వం కావాలని ప్రజలందరూ స్వచ్ఛందంగా కోరుకుంటు న్నారన్నారు. సాయినాథ్ శర్మ వెంట తాము అర్ధరాత్రి సైతం నడవడానికి సిద్ధం అయ్యా మన్నారు. ఆయన ఏ పార్టీ అంటే తాము ఆ పార్టీకి మద్దతు ఇస్తామ న్నారు. గ్రామానికీ చెందిన.. నాయకులు, హరి ఆంజనేయులు గంగులయ్య శ్రీనాథ్ రవీంద్ర సుబ్బయ్య రామాంజనేయులు శ్రీధర్ రమణయ్య భాస్కర్ సుబ్రహ్మణ్యం రాము శివా తదితరుల తో పాటు మండలానికి సాయినాథ్ శర్మ అభిమానులు అడవిచేర్లో పల్లె సర్పంచ్ చిన్న నారాయణరెడ్డి కృష్ణారెడ్డి, నల్ల మేకల రవి రామకృష్ణ యాదవ్ ,నల్ల మేకల రవి ,రామకృష్ణ యాదవ్ దివాకర్ రెడ్డి ,లక్ష్మిరెడ్డి వీరపనాయుని పల్లె మండల బి సి సంఘ నాయకులు యువ నాయకులు గోపాల్ యాదవ్. ఎద్దుల రమణ ,మల్లికార్జున యాదవ్, మొయిళ్ళ చెరువు వెంకటరెడ్డి, గంగ ప్రసాద్ రెడ్డి దివాకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి సిద్దేశ్వర రెడ్డి, గోపాల్ రెడ్డి రామకృష్ణారెడ్డి, శ్రీ రామ్ రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, తిరుమలరెడ్డి బుసిరెడ్డిపల్లి శివానందరెడ్డి, రామిరెడ్డి ,నిమ్మకాయల ప్రతాపరెడ్డి, ఉరుటూరు రామకృష్ణ, శివారెడ్డి అనిమేల మాక మురళి, దుస్తగిరి ,శివ సుదర్శన్, భార్గవ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి ,కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# తాను ఎన్నటికి ప్రజా సేవకుడినే



### 20 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు భూమి పూజ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తాను ఎన్నటికి ప్రజా సేవకుడినే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు విజయనగరం వీధి, జీవన జ్యోతి సర్కిల్ వద్ద దాదాపు 20 లక్షల రూపాయలతో రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ప్రజా ప్రతినిధిగా ప్రజల సేవకుడు నని, ప్రజా సేవలో బాగుగా ప్రతి ఉదయం ఏదో ఒక వార్డులో తాము ప్రజలను అభివృద్ధి పనులతోనే పలకరిస్తామని వివరించారు. ఈ వార్డులో దాదాపు అన్ని చోట్లా అభివృద్ధి చేశామని, మిగిలిన పనులు ఏవైనా వుంటే త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. టిడిపి వారు ప్రజలను కేవలం ఓటర్లు గానే చూస్తారని, కరోనాలో ప్రజలకు సహకరించింది వైసీపీ వారేనని గుర్తు చేశారు. తాను ప్రజలకు చెప్పిన విధంగానే అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి నీళ్లిస్తున్నామని వివరించారు. అనవసర విషయాలపై టిడిపి వారు విమర్శలు చేస్తారే కానీ, ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని కానీ, అభివృద్ధి జరగలేదని, ప్రజా ప్రయోజనాల కోసం గాని వారు మాట్లాడరన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే టిడిపి వారు ప్రొద్దుటూరు లో కనిపిస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజీ, వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు భరోసా...మహిళ సాధికారతే ధ్యేయం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బి. కోడూరు మండల ంకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు . వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసిగోవింద్ రెడ్డి ,బద్వేల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సుధా , రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆదిత్య రెడ్డి ,పాల్గొని పొదుపు మహిళల అక్క చెల్లెమ్మలకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాడు చంద్రబాబుకి నేడు జగనన్న మధ్య తేడా గమనిం చాలని చెబుతూ, రానున్న ఎన్నికల్లో మహిళలు అందరు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి దావీదు , ఎంపీపీ కోడూరు చెన్నమ్మ , మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి , యోగా నంద రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , శేఖర్ రెడ్డి , డిసి యువసేన అధ్యక్షులు చాపాటి సాయి నారాయణ రెడ్డి , ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయం కన్వీనర్లు, ప్రభుత్వ అధికారులు, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పొద్దుపు సంఘాలు అక్కా చెల్లెమ్మలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..



# అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం

### బీటెక్ రవి –ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందులలో అభివృద్ధి సంక్షేమం ఒక టిడిపి తోనే సాధ్యమవుతుందని రానున్న సార్వత్ర ఎన్నికలలో తమ విలువైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో బీటెక్ రవి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పులివెందుల మున్సిపాలిటీలో చెన్నారెడ్డి కాలనీ గాయత్రి కాలనీ లలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ బీటెక్ రవితో అడుగేద్దాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి వారి సతీమణి లతా రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగాపాల్ రెడ్డి గారు టీడీపీ –జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలకు వివరించడంజరిగింది. ఈకార్యక్ర మంలో బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి కొరియర్ ప్రసాద్ కాసిం వలి నల్లగారి భాస్కర్ రెడ్డి నాగరాజు అ కాలనీలోని నాయకులు కార్యకర్తలు పులివెందుల మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఎన్నిక..





**కడప మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీలో కడప జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాధ వరం వాసు, ఉపాధ్యక్షుడిగా జాకట బాలకృష్ణను ఎన్నుకు న్నామని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి మూర్తి శ్రీరాములు తెలిపారు, ఎన్జీవో కాలనీలోబీజేపీ పార్లమెంట్ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం సర్వసభ్య సమావేశం నిర్వహించి ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందించారు. ఈ సమావేశంలోపార్లమెంటరీకన్వీనర్‌సుబ్బరాయుడు,జిల్లాఅధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# తాహసిల్దార్ రమాకుమారికి ఘనంగా సత్కారం

### – శ్రీ సత్య సాయి జిల్లాకు బదిలీ

**దువ్వూరు, మేజర్ న్యూస్:** దువ్వూరు తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పి. రమాకుమారి జరగబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషనర్ రాష్ట్రవ్యాప్తంగాబదిలీలనుచేపట్టారు. అందులోభాగంగా దువ్వూరు తాహసిల్దార్ రమాకుమారిని శ్రీ సత్య సాయి జిల్లాకు బదిలీ చేయడం జరిగింది. గురు వారం రెవిన్యూ సిబ్బంది తహసిల్దార్ రమా కుమారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా డిటి అలీ ఖాన్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి దువ్వూరులో తహసిల్దార్ గా పని చేస్తూ అందరితో కలిసిమెలిసి పనిచేసిందని ఆయన కొనియాడారు. అలాగే రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ బదిలీపై వెళ్లడం తప్పదని రెవెన్యూ సిబ్బంది తరపున అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు .అనంతరం మండల వీఆర్వోలు ,వీఆర్ఏలు ,రెవెన్యూ సిబ్బంది తహసిల్దార్ రమాకుమారిని శాల్వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమాకుమారి మాట్లాడుతూ రెండు సంవత్సరాలు ఇక్కడ పని చేసినందుకు మాకు చాలా సంతోషంగా ఉందని మండలంలోని రైతులు ,ప్రజలు, అధికారులు అందరూ తనకు సహకరించారని అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఆమె తెలిపారు.



తహసిల్దార్ రమాకుమారిని సన్మానిస్తున్న దృశ్యం

## జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన విద్యార్థులకి అభివందన కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** యోగి వేమన విశ్వావిద్యాలయంలోని ఎన్ఎన్ఎస్ విభాగం ఆదేశాల మేరకు పులివెందుల లోని లోయోలా డిగ్రీ కళాశాల లోని ఎన్ ఎన్ ఎస్ వాలింటర్లు మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. శంకరయ్య కర్ణాటక రాష్ట్రము లోని హొసదుర్గ లోని పాలిటెక్నిక్ కళాశాల లో జరిగిన జాతీయ సమైక్యత శిభిరం లో విద్యార్థులు డి. దీప, శేషాద్రి, శ్రీవెన్నెల, ప్రదీప్ లు ,పోగ్రామ్ ఆఫీసర్ జి. శంకరయ్య పాల్గొనడం జరిగింది. అక్కడ జరిగిన అన్ని కార్యక్రమలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్‌కీ ,విశ్వా విద్యాలయంకి అలాగే కళాశాలకి మంచి పేరు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ నెల 24 నుండి 31 వరకు జరిగింది. అక్కడ పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. అమల్ ఆరోక్య రాజ్ అభినందనలు తెలిపి వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.

## జాతీయ స్థాయి 5వ ర్యాంక్ సాధించిన శ్రీ విద్యాధరి స్కూల్ విద్యార్థి.ఎస్. పి. ఆరిజ్ హుస్సేన్



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** యూనిఫైడ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ వారి ఆధ్వర్యంలో 2023 నవంబర్ 3వ తేదీన జరిగినఇంటర్నేషనల్ఇంగ్లీష్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ ఫలితాలలో పులివెందుల శ్రీ విద్యాధరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 7వ తరగతి చదువుతున్న ఎస్. పి. ఆరిజ్ హుస్సేన్ అల్ ఇండియా 5వ ర్యాంక్ సాధించి తన సత్తాచాటాడు. బహుమతిగా గోల్డ్ మెడల్ , సర్టిఫికేట్ తోపాటు రూ.1,000/- చెక్కు, ఇంగ్లీష్ ఆన్లైన్ కోర్స్ ఫ్రీ సబ్స్క్రిప్షన్ కార్డ్, ఇంగ్లీష్ ఒలింపియాడ్ రిసోర్స్ బుక్స్ లభించాయి. ఈ విజయం పట్ల పాఠశాల సి.ఈ.ఓ. శ్రీ డి. భానుప్రకాశ్, కరెస్పాండంట్ శ్రీ పి. నాగరాజు, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ మరియు ఉపాధ్యాయ బృందం తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఆరిజ్ ని అభినందించారు.

## కుష్టి వ్యాధిపై అవగాహన సదస్సు

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జాతీయ కుష్టు వ్యాధి నివారణ అవగాహన వారోత్సవాలలో భాగంగా మండలంలోని గురువారం చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గల వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు కుష్టు వ్యాధి నివారణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సును టీబి అధికారి డాక్టర్ రవిబాబు తనిఖీ చేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించ మాట్లాడుతూ అంటువ్యాధి కాదని వారికి తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులను పరిశీలించి మందులను అందించడమే కాకుండా ఏ విధంగా వాడాలి అన్న దానిపై అవగాహన కల్పించారు. స్పర్శ లేని తెల్లపోడలు రాగి రంగులోని మచ్చలు,తిమ్మిర్లు, నరాల బలహీనత ఉండటం కుష్టు వ్యాధికి లక్షణాలని అవి ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని మైక్రో బ్యాక్టీరియా లిప్రో అనే బ్యాక్టీరియా వలన కుష్టి వ్యాధి వస్తుందని, ఈ వ్యాధికి చికిత్స ఉందని ఆలస్యం చేస్తే అంగవైకల్యం వస్తుందని తెలియజేశారు. ఈ సదస్సు నందు జిల్లా అధికారుల విక్టర్ మనోహర్, మండల కుష్టు వ్యాధి నివారణ అధికారి వీరభద్రయ్య సారోధించే ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి చరిత రెడ్డి,డాక్టర్ గణేష్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమణి రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ సుభద్ర, ఏఎన్ఎం పుల్లమ్మ,ఆశ వర్కర్లు వివేకానంద పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చాలి

### అంగన్వాడి సెంటర్ల తనిఖీలో కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న



**పులివెందుల మేజర్ న్యూస్ :** ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చే విధంగా అంగన్వాడి సెంటర్ల నిర్వహణ జరగాలని 26వ వార్డు కౌన్సిలర్‌లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. గురువారం ఏఎన్ఎం లు మహిళా పోలీసు వైద్య సూపర్వైజర్ల సమక్షంలో నగిరిగుట్ట 1 ,నగిరి గుట్ట2లను కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న తనిఖీ నిర్వహించి విద్యార్థుల వివరాలనుతెలుసుకొని విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడంలో అలసత్వం వద్దని ప్రభుత్వ లక్ష్యాలునెరవేర్చేవిధంగాపనిచేసి అందరి మన్ననలు పొందాలని తెలియజేస్తూ, ఐదు సంవత్సరాలు ఉన్న చిన్నారులను ప్రతినిత్యం అంగన్వాడి సెంటర్ కు వచ్చేలాచరవచ్చుపాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంగన్వాడి సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## 35వ జాతీయ భద్రతా వారోత్స వాలు ర్యాలీ

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** 35వ జాతీయ భద్రతా మాసోత్సవాల ర్యాలీ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి పి దినేష్ చంద్ర ఆదేశాల మేరకు రాజంపేట ఎంవిఐ బి. వినోద్ కుమార్ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపుగా 60 నుంచి 70 మంది హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఎంవిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడప రాదని సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ డిఎం రమణయ్య వారి కార్యాలయ సిబ్బంది హీరో, హొండా టీవీఎస్, యమహా షోరూం సిబ్బంది డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు



## బిసిలు ఐక్యమత్యంతో సైకో పాలనకు సాగనంపుదాం..!

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరు తెలుగుజాతి ఆత్మగౌరవం, బిసిలకు రాజకీయరంగ ప్రవేశం,కేబినెట్ హొదా కల్పించింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నమయ్య జిల్లాబిసి సెల్ అధ్యక్షులుసురేంద్ర యాదవ్ అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు,పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి, అధ్యక్షతన జయహొ బిసి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిసిల అభివృద్ధి,సంక్షేమం కోసం 34%శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నో కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని,జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో10%రిజర్వేషన్లుకుదించి కార్పోరేషన్లు నిర్వీర్యం చేస్తూ బిసిలకు చెందాల్సిన పదవులు పక్కదోవ పట్టించి కూర్చోవడానికి కుర్చీలు లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డికి బిసిలపట్ల ఎంత పగబట్టి ఉన్నాడో అర్థమైందన్నారు.రాష్ట్ర కార్యదర్శి పురంరామ్మూర్తిమాట్లాడుతూ చంద్రబాబుపాలనలోఅభివృద్ధికి చిరునామాగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో అంధకారంలో నెట్టేశారని అన్నారు.ప్రజా స్వామ్యంలో ప్రజల హక్కుల్ని గౌరవించకుండా జనాభాలో సగ భాగమున్న బిసిలకు ఆది నుండి అణగ దొక్కుతూ నియంతలా నడిచే ప్రభుత్వానికి ప్రజా విశ్వాసం ఉండదని అన్నారు.బిసిలు సామాజికంగా, రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు తెలుగు దేశం పార్టీ ప్రత్యేక చట్టాన్ని అమలు చేయనుం దని, నియోజకవర్గంలో కిషోర్ కుమార్ రెడ్డి,రాష్ట్రంలో చంద్రబాబును గెలిపించు కోవాల్సిన అవసరం ఉందనిఅన్నారు.ఈకార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ,టీడీపీ,జనసేనమండల బిసి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.



## నూతన కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పంజం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరుఅనంత రాజుపేటకుచెందిన, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, నూతనంగా నియమితులైన రాయచోటి కలెక్టర్ ఆఫీస్ నందు నూతన కలెక్టర్ అబిషియోక్తికుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసారు.అనంతరం జిల్లాలోని పలు సమస్యలు గురించి చర్చించారు. మీరు మా జిల్లాకు రావడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు

**వల్లూరు మేజర్‌న్యూస్ :** కడప తాడిపత్రి జాతీయ రహదారిలో మండల పరిధిలోని గోటూరు జింకల వంక మార్గం మధ్యలో కడప నుండి ఎర్రగుంట్ల వైపు వెళ్తున్న ట్రాక్టర్లను, కడప నుండి గోటూరు వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ట్రాక్టర్ వెనుక వైపు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు. క్షతగాత్రుడు వల్లూరు మండలం కొత్తగాలువారి పల్లికి చెందిన పాల వ్యాపారి గంగిరెడ్డి గా గుర్తించారు. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారించి కేసు నమోదు చేస్తామన్నారు..



## మిల్లెట్స్ పర్యావరణ పునరుజ్జివనము - ఆరోగ్యం అంశం మీద 'నేషనల్ సెమినార్'

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో "ఐఐపిఎం బెంగళూరు మరియు ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, పులివెందుల సంయుక్తంగా "మిల్లెట్స్:పర్యావరణ పునరుజ్జివనము ఆరోగ్యానికి వివిధ విధానాలు " అనే అంశం మీద రెండు రోజుల పాటు 'నేషనల్ సెమినార్' నిర్వహిస్తున్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐపిఎం డైరెక్టర్ ప్రతినిధిగా డాక్టర్ ఏ.ఎన్. విజయ కుమార్,అతిథిగా ప్రొఫెసర్ ఏ.చంద్ర శేఖర్, బయోటెక్నాలజీ, యోగి వేమన విశ్వ విద్యాలయం, కడప విచ్చేసారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ అధ్యక్షతన జరిగింది. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ ఏ. చంద్రశేఖర్ చిరుధాన్యాల పెంపకం గురించి ముఖ్యప్రసంగాన్ని అందించారు. నేషనల్ సెమినార్ మొదటి రోజులో భాగంగా చిరుధా న్యాల గురించి పరిశోధించిన అంశాల మీద మహా రాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, తెలంగాణ, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన అధ్యా పకులు, పిజి పీ.హెచ్.డి రీసెర్చ్ స్కాలర్స్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. ప్రొఫెసర్ ఏ. చంద్రశేఖర్, డాక్టర్ కలీముల్లా , ప్రధాన శాస్త్రవేత్త, తిరుపతి, డాక్టర్ సహదేవ రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్తలుఈసెమినార్ ప్రెసెంటేషన్లకు ఛైర్పర్సన్ లుగా వ్యవహ రించారు. ఈ కార్యక్ర మంలో కళాశాలఅసోసియేట్‌డీన్‌ఎం.ఎస్. బేగ్ , ఎల్.బి.ఐ ఇంచార్జినజ్మా,సెమినార్‌కన్వీనర్‌డాక్టర్ నబి రసూల్, అధ్యాపకులు డాక్టర్ కీర్తిరెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్‌నివేదితకొండేపూడి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రవీణ్, కుమారి పావన దీప్తి,ఎన్‌విసుబ్బారెడ్డి,కె.సుబ్బారెడ్డికళాశాల సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దవటం తహసీల్దార్‌గా మురాద్షావలీ బాధ్యతలు స్వీకరణ



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం తహసీల్దార్‌గా మురాద్షావలీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్‌ల బదిలీలు జరిగిన విషయం విధితమే. ఈ మేరకు సిద్దవటం తహసీల్దార్ గా పనిచేస్తున్న లక్ష్మీదేవి తిరుపతికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో సత్యసాయి జిల్లా మడకశిరలో తహసీల్దార్ గా పనిచేస్తున్న మురాద్షావలీ సిద్దవటం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగాజరిగిన బదిలీలలో సిద్దవటం తహసీల్దార్‌గా రావడం జరిగిందన్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఉన్నాయా? లేదా? వాటి స్థితిగతులను తెలుసుకుని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. 1400ఓటర్లకంటేఎక్కువఓటర్లుకలిగినపోలింగ్ కేంద్రాన్ని మార్చాల్సి ఉంటుందన్నారు.ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, మరణించిన ఓటర్ల తొలగింపు, సవరణలు నిరంతర ప్రక్రియ అన్నారు. పరిపాలన పరంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం డ్రైనేజీ కాలువలలో చెత్త తొలగింపు...



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేలు మున్సిపాలిటీ పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పలు వార్డులలో ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చిన కారణంగా వారి సమస్యలపై మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామని ప్రజల ఆరోగ్యాలకు సంబంధించి డ్రైనేజీ కాలువలలో పేరుకొని పోయిన చెత్త చదారము తొలగించి డ్రైనేజ్ కాలవలను శుభ్రపరిచి దోమల నివారణకు చర్యలు తీసుకున్నట్టు మున్సిపల్ చైర్మన్ తెలిపారు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పర్యటిస్తామని డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, శాంటేరైజర్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదుపరులు పాల్గొన్నారు

# అదుపుతప్పి బావిలో పడ్డ కారు







**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని ఇప్పట్ల రోడ్డు సమీపాన ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం సమీపం వద్ద గురువారం తెల్ల వారుజామున అదుపుతప్పి బావిలో పడ్డ కారు నీటిలో ముని పోయి ఉదయం ప్రయాణికులు గమనించి లింగాల ఎస్సై కృష్ణయ్యకు తెలుపగా హటావుట్టిన ఘటనా స్థలానికి చేరుకొని క్రైన్ సహాయంతో బావిలో పడ్డ కారును బయటకు తీసి అరటికాయల వ్యాపారస్తులుగా గుర్తించామన్నారు. వారు నార్పల నుండి వస్తుండగా అదుపుతప్పి బావిలో పడ్డట్టు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. ఆ కారులో ఇద్దరు ప్రయాణిస్తుండగా ఇద్దరు మృతి చెందినట్లు సునీల్ కుమార్ కిల్వాని (58)ఢిల్లీకి చెందిన అరటికాయల వ్యాపారస్తుడిగా గుర్తింపు ప్రకాష్ బూర ఠాగూర్ (64)మహారాష్ట్ర కు చెందిన అరటికాయల వ్యాపారస్తుడుగా గుర్తింపు వీరు మృతి చెందినట్లు మృతదేహాలను పోస్టుమార్టం చేసి వారి గ్రామాలకు మృతదేహాలను తరలించినట్టు లింగాల ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

# పిసిసి చీఫ్ షర్మిలారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలి

## అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష



**రాయచోటి, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ను ఎవరైనా వ్యక్తిగత విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుం దని అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష హెచ్చ రించారు. గురు వారం స్థానిక డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో వైయస్ షర్మిలారెడ్డి నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సభలకు, సమావేశాలకు పెద్ద ఎత్తున వైఎస్ అభిమానులు, కార్యకర్తలుహాజరైతేఅదిచూసిన కొంతమంది నాయకులు విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాడలేని తమ పార్టీల అధ్యక్షులపై, ఎంపీలపై విమర్శలు చేసుకోవాలి తప్ప రాష్ట్రానికి అభివృద్ధి, ప్రత్యేక హోదా సాధిం చాలనుకున్న వారిపై విమర్శలు చేయడం తగదు అన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన




**బద్వేల్ మేజర్ న్యూస్ :** బిజిముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం1వయూనిట్‌తరపున చిన్నకేశం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనిట్ సమన్వయకర్త డాక్టర్ . ఎమ్.దొరస్వామి నాయక్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగి ంది. క్యాంపులో భాగంగా మొదటి రోజు "పచ్చదనం-పరిశుభ్రత" కార్యక్రమాన్ని చిన్నకేశం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాకాంత్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. విద్యార్థులు సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని,సేవా దృక్పథంతో కూడిన వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సేవాకార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాధ్యత, క్రమశిక్షణ అలవడుతుందని , సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం అయ్యేదానికి ఇది ఉపయోగపడుతుందని తెలియజేశారు. వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగు తుందని సమన్వయకర్త దొరస్వామి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంగ్లభాష ఉపాధ్యాయులువెంకటసుబ్బయ్య ,సాంఘిక శాస్త్ర అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, కళాశాలతెలుగుఅధ్యాపకులుజి.శ్రీనివాసులు,సి. హెచ్. ఈశ్వరయ్య ,రత్నమయ్య, ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకి ఇచ్చిన వైఎస్ జగన్ గద్దె దించాలి

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి




బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్** : అబద్ధపు హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్యు దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు గురువారంజమ్మలమడుగు మండలం అంజనాపురం అనంతగిరి గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి . మొదటగా జమ్మలమడుగు అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుంచి బైక్ ర్యాలీలో పాల్గొని ఎద్దుల బండిని నడిపి అనంతగిరిలో శ్రీ మారెమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భూపేష్ రెడ్డి . సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి పేద మధ్యతరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందిపాలు చేశారన్నారు. ఇంటి పన్ను, కరెంటు చార్జీలు, బస్సుచార్జీలు, పెంచారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ,కట్టకుండా నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. శనగ రైతులకు కనీసం మద్దతు ధర 6500ఇవ్వకుండా మోసం చేసారన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15000 ఇస్తారన్నారు. ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్ల నుండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇస్తారన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారన్నారు . మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రి గా నన్ను ఎమ్మెల్యేగా గాలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం ల మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి శివ నాథ్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, భాలుగ్రాంమాజీ సర్పంచ్, శ్రీను, ప్రసాద్, రామాంజనేయులు,నాగరాజు, మారయ్య, రామకృష్ణ, రాముడు,రామాంజి,రామచంద్రుడు, రాము, శ్రీరాములు,త్రిదేవ్,పుల్లయ్య, రవి, మనోహర్, సుబ్బన్న, మహేష్ బాబు, వెంకటేష్, వెంకటనారా యణ మండలతెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పైడిపల్లి కిషోర్



**తొండూరు మేజర్ న్యూస్ :** తొండూరులోని తాసిల్దార్ ఆఫీస్ నందు డిప్యూటీ తహశీల్దార్ రామ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు వారితో ముచ్చటిస్తూగతంలో ఆయన చక్రాయపేటలో విధులు నిర్వహిస్తూ తొండూరు మండలానికి బదిలీ కావడం జరిగిందని, సమస్యలు ఉంటే తమ దృష్టికితీసుకురావాలని తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిన్నసింగనపల్లె గ్రామంలో స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన

## సిహెచ్ఓ హరి చందన - ఏఎన్ఎం తులసి కుమారి



చిన్న సింగనపల్లిలో కుష్టి వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** స్పర్శ కుష్టి వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చిన్న సింగన పల్లె సిహెచ్ఓ హరి చందన ,సచివాలయం ఏఎన్ఎం తులసి కుమారి లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించామని వారు తెలిపారు. ఈ సందర్భంగా హరి చందన, తులసి కుమారి లు మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సులభంగా గుర్తించ వచ్చునని దీనిని చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునని వారు తెలిపారు. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు ఈ స్పర్శ వ్యాధి అవగాహన కార్యక్రమం అన్ని సచివాలయంల పరిధిలోని గ్రామాల యందు ఆశా కార్యకర్తలచే ఆరోగ్య కార్యకర్తలచే ఈ అవగాహన కార్యక్ర మం నిర్వహించబడుతుంది. అన్ని కుష్టి వ్యాధి కేసులను ప్రారంభ దశలోనే కనుగొనుటకు పూర్తిగా కృషి చేస్తాము, మేము కుస్టు వ్యాధిగ్రస్తుల పట్ల సమా జంలో ఉన్న వివక్షతను ముగిద్దాం - గౌరవాన్ని స్వాగతిస్తం. వారిపట్ల వున్న చిన్నచూపును తొలగించి వారిని ప్రధాన జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయుచున్నాము అని తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరిక



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం విశ్వనాథపురం గ్రామపంచాయతీ విశ్వనాథపురం ఎస్సీ కాలనీ నందు వైయస్ఆర్సీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి మైదుకూరు మండల మాజీ మండలా ధ్యక్షురాలు యంగోల బుజ్జి భర్త వెంకట సుబ్బ య్య పాటు ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, సుమంత్, హరి, ఓబయ్య ఓబులేసు నరసిం హులు వారి అనుచర వర్గం దాదాపు 80 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో మైదుకూరు నియోజకవర్గం ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడమైనది. అనంతరం విశ్వనాథపురం పంచాయతీలో అక్కులయపల్లి ,జంగంపల్లి, విశ్వనాథపురం, విశ్వనాథపురం ఎస్సీ కాలనీ లలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లోని పథకాలను ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోను వివరించడం జరిగి నది. ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమయ్య, జనసేనపార్టీమైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మల్హోత్రా, రామచంద్ర నాయుడు, సి వి ఎస్ ,సత్యం, ఓబులేసు, ప్రసాద్,కటారి కృష్ణ, దనపాల రవి,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## లింగాల ఎంపీడీవో కె తేజోశ్న పదవి బాధ్యతలు

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని లింగాల ఎంపీడీవో గా కె. తేజోశ్న,పదవీబాధ్యతలుచేపట్టారుఆమెగతంలోఅనంతపురం జిల్లా బొక్కరాయ సముద్రం మండలంలో పనిచేస్తున్నట్టు తెలిపారు.ఆమె మాట్లాడుతూ లింగాల మండలంలోనిఅధికారులకుఎంపీపీకి,జడ్పిటిసికి,ఎంపీటీసీలకు,,సర్పం చుల కు,ప్రజలకు,అందరికీఅందుబాటులోఉంటాననిఎంపీడీవో తేజోశ్న తెలిపారు



## ఘనంగా భారత్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక పెన్నా నగర్, నీళ్ల ట్యాంకు దగ్గర నందు నూతనంగా నిర్మించిన భారత్ ఫంక్షన్ హాల్ గురువారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ప్రారంభించారు. మాట్లాడుతూ యజమానులుబేపారిగౌస్‌బాషా పట్టణ శివార్లలో ఆహ్లాదకం ౖమైన వాతావరణంలో ఈ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చే పార్కింగ్ సౌకర్యంతో అందుబాటులో ఉండటం వలన ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని, అందరికీ అందుబాటులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేపారి బషీర్ అహ్మమద్ అండ్ బ్రదర్స్, సన్స్, మదూరు పసుపల మాబు సాబ్అండ్ సున్స్,,టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ వైకాపాతోనే మా ప్రయాణం

తెదేపాలో చేరారు అన్న విషయంలో వాస్తవం లేదు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్న వైకాపాతోని మా నిరంతర ప్రయాణం ప్రయాణం అని తెదేపాలో చేరామంటూ సోషల్ మీడియాలో వస్తున్నటువంటి కథనాలు అవాస్తవమని అహోబిలాపురానికి చెందినటువంటి వడ్డెర సామాజిక వర్గ ప్రజలు పేర్కొన్నారు.పులివెందుల మండలం అహోబిలా పురంలో మాట్లాడాలని వచ్చి వడ్డె కులస్తులకు కండువాలు కప్పి అనంతరం టిడిపిలో చేరారని ప్రచారం నిర్వహించడం సరికాదని తమకు కండువాలు వేసిన వారిపై, సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తూ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మరియు కౌన్సిలర్ కిషోర్ తదితరులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు ఈశ్వరయ్య, గండి ఆంజనేయులు, బయన్న, జగదీష్, డానియల్, బాబు, గంగాధర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## చిట్వేలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో సమస్యలు ఎన్నో

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మూడు మండలాలకు కేంద్రంగా చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయము పనిచేస్తూ ఉండడంతో మూడు మండలాల నుంచి ప్రజలు చిట్వేలికి రావడం జరుగుతుంది. ఇటీవల చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యము సాంకేతిక లోపముతెలియదు కానీ అక్కడికి పని కోసం వస్తున్న వ్యక్తులకు పనులు సరిగా జరగడం లేదని విమర్శలు ఎక్కువగా ఉన్నాయి. ఒక వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకుని తిరిగి ఆ రిజిస్ట్రేషన్ సంబంధించిన డాక్యుమెంట్స్ కోసం దాదాపు నెల రోజుల నుంచి తిరిగినా కూడా తమకు డాక్యుమెంట్స్ అందడం లేదని కారణ మడిగితే సిబ్బంది అనేక కారణాలు చెబుతున్నారని అక్కడికి వచ్చిన వ్యక్తులు సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు బాగా నా నిలబడి నిరసన తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగస్తుల కంటే కూడా ఇక్కడ ప్రైవేట్ వ్యక్తుల ఆధిపత్యమే ఎక్కువ కనబడుతుందని వారు చెప్పినట్లే మిగతా సిబ్బంది నడుచుకు ంటు న్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి. ఈసీలు ,ఆర్ హెచ్ లు అడిగినా కూడా సరైన టైమ్ కు స్పందించడం లేదని వారు వాపోయారు. .మిగతా మండలాలలో మిగతా సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో డాక్యుమెంట్స్ తొందరగా రావడం జరుగుతుందని చిట్వేలలోనే ఇలా ఉండడం పట్ల సిబ్బందికి కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ పట్ల అవగాహన లేనట్లు ఉందని వారు ఓ వ్యక్తి పైన ఆధారపడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు .అసౌకర్యాలకు నిలయంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉండడం కనీసం మూడు మండలాల నుండి వచ్చిన ప్రజలకు ముఖ్యంగామహిళలకు కనీసం ఆఫీస్ పరిసరాలలో మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేకపోవడం వారు చాలా ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి కనీస సౌకర్యాలు ఏర్పాటులో అధికారులు కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



## కలసపాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.వి కోటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.వి కోటేశ్వరరావు గురు వారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీడీవో లను బదిలీలు జరిగిన విషయం విధితమే. ఈ మేరకు కలసపాడు ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న మహబూబ్ బీ బదిలీపై చిత్తూరు జిల్లాకు వెళ్లారు . ఆమె స్థానంలో నెల్లూరు జిల్లా వెంకటగిరి ఎంపీడీవో గా పనిచేస్తున్న కె.వి కోటేశ్వ రరావు కలసపాడు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జరిగిన బదిలీలలో కలసపాడు ఎంపీడీవోగా రావడం జరిగిందన్నారు. కార్యాలయ సిబ్బందితో కలిసి మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతతో పని చేస్తామని తెలిపారు.

## సీఐ బాలమదిలేటి పలు గ్రామాలలో ప్రజా దర్బార్



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పలు గ్రామాలలో డి.ఎస్.పి, సీఐ బాల మదిలేటి, ఎస్సై కృష్ణయ్య, ఎన్నికల సమయం దగ్గర పడుతూ ఉండటంతో తన సిబ్బందితో కలిసి మండలంలోని ప్రతి పల్లెలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎలక్షన్ సమయాలలో ఎవరైనా చిచ్చు పెట్టుకునే వారిపై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగేఅన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వచ్చిన వారిని దూషించిన కఠిన చర్యలు తప్పవని గ్రామస్తులకు హెచ్చరించారు.పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎలక్షన్ కమిషన్ సాధారణ నియమావళిలో భాగంగా కొన్ని సూచనలు ఆయన వారికి వివరించారు.ఎవరైనా విభేదాలను పెంచేలా రెచ్చగొట్టడం కానీ.. కొత్తగా విభేధాలు, వైషమ్యాలు సృష్టించడం కానీ చేయరాదు. ఇది అభ్యర్థులు, పార్టీలు అందరికీ వర్తిస్తుంది.ఇతర రాజకీయ పార్టీలను విమర్శించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు, అభ్యర్థులు, పార్టీ కార్యకర్తల వ్యక్తిగత జీవితాలు, ప్రజలతో సంబంధం లేని వ్యవహారాల జోలికి పోరాదు.నిర్ధరణ చేసుకోకుండా ఇతర పార్టీలు, నాయకులు, కార్యకర్తలపై తప్పుడు ఆరోపణలు చేయకూడదన్నారు.ఎవరిని రెచ్చగొట్టే విధంగా కాకుండా ప్రజలందరూ అన్యోన్యంగా ఉండాలని సిఐ బాల మద్దిలేటి ప్రజలకు వివరించారు. ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ ఇలా గ్రూపులుగా చేరి చర్చించుకునే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామనిఅన్నారు. మీ ప్రతి కదలికను గమనిస్తూ ఉంటానని తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై అందరూ కలిసిమెలసి ఉండాలని తెలిపారు. ఎవరైనా మందు తాగి ఇష్టానుసారం వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

## ప్రతి రోగికి కార్పొరేట్ స్థాయి వైద్యం...

### మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లెలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిరుపేద రోగులకు అంకితభావంతో వైద్య సేవలు అందించి వైద్యో నారాయణ అనే నానుడి నిజం చేద్దామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆయన వైద్యులతో పాటు సిబ్బందితో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి వైద్యులతో పాటు సిబ్బంది సైతం పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే అత్యవసర కేసులపై దృష్టి సారించాలని సాధ్యమైనంత వరకు ఇక్కడే మెరుగైన వైద్యానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చొరవ అభినందనీయమని ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో మారుమూల గ్రామాల నుండి వచ్చే ప్రతి కేసును 24 గంటలు వైద్యులతో పాటు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాల్సిన బాధ్యత మనదేనన్నారు. త్వరలో అదనపు ఆసుపత్రి భవనాలు సిద్ధమవుతున్నాయని వైద్య సేవలు మరింత విస్తృతం చేసి తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలలో అందరికీ ఆదర్శంగా ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ సమీక్షలో డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాకరాపురంలో నూతన చర్చి ప్రారంభోత్సవం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని భాకరాపురంలో గురువారం నూతన చర్చ్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ బిషప్ తండ్రి ఐజాక్ వరప్రసాద్ మరియు సీఎస్ఐ చర్చి ఫాదర్ ఆనందరావు, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి ల చేతుల మీదుగా నూతన చర్చి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ జీవితంలో సంభవించే అన్ని ఒడిదుడుకులకు ప్రశాంత వాతావరణంలో దేవుని ప్రార్థించడమే మన ముందున్న కర్తవ్యం అని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి పెద్దలు మరియు బాకరాపుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలలో జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలి

### ప్రభుత్వ పథకాలు అమలులో లక్ష్యాలను సాధించాలి – జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

### ఉపాధి హామీ, సీపిడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలి

### ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలి – రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లాలోని సచివాలయాలలో జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం విజయవాడ నుంచి రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ %ఢ% అసైన్డ్ భూములు, స్త్రీ శిశు సంక్షేమం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ పథకం, వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ, కరువు మండలాల్లో వేతన ఉత్పత్తి తాగునీరు సరఫరా, పది, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు, సిసిటివి ప్రాజెక్టు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం అధికా రులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరెవిన్యూ అంశం లో భాగంగా చుక్కల భూములు, ఇనాం భూము లను మార్గ దర్శకాల మేరకు పరిష్కరించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు కనీస సౌకర్యాలు ఉండాలని... ముఖ్యంగా ర్యాంపు, మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాలో మూడో దశ రీ సర్వేలో సుమారు 20 వేల పైగా ఎకరాలు సర్వే చేయాల్సి ఉందని... సదరు రి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. నవరత్నాలు పేదలం దరికీ ఇల్లు అంశంలో భాగంగా డేటా అందుబాటులో ఉన్న ప్రతి సచివాలయంలో కనీసం ఒక రిజిస్ట్రేషన్ అయిన తప్పనిసరిగా చేయాల న్నారు. పంచాయతీ సెక్రెటరీలను రిజిస్ట్రేషన్ పటిష్టంగా నిర్వహించాలన్నారు. మహిళా శిశు సంక్షేమంలో భాగంగా గోరుముద్ద, పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం అమల్లో భాగంగా జిల్లాలోని ఎక్కువ కుటుంబాలకు వంద రోజుల పనిని కల్పించాలని.. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు లబ్ధిని చేకూర్చాలన్నారు. పనుల ప్రణాళిక కార్యాచరణను పటిష్టంగా అమలుపరచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా అంశంపై సిపిడబ్ల్యూ పథకం వివాహంలో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని వ్యవస్థను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో నీటి సరఫరా అంశంపై వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను మరింత పటిష్టవంతంగా నిర్వహించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. జిల్లాలో నిర్వహించే 10 ఇంటర్మీడియట్ పరీక్షలకు ముందస్తుగా చేయవలసిన పనులపై పకడ్బందీ ప్రణాళికను రూపొందించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్నను గెలిపించుకుందాం

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పిలుపు



**బద్వేలు మేజర్‌న్యూస్ :** రానున్న శాసనసభ ఎన్నిక లలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్న సందర్భంగా రాష్ట్ర అధిష్టాన నిర్ణయం మేరకు మన బద్వేలు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు బొజ్జ రోశన్న ను అధిష్టానం ఆమోదించి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం జరిగి ందని మాజీ శాసనసభ్యురాలు కొనిరెడ్డి విజయమ్మ తెలిపారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్ లోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశంలో విజయమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు మన ఎమ్మెల్యే అభ్యర్థి రోషన్న విజయం కోసం పట్టుదలగా ప్రత్యేక కృషి చేసి బద్వేలు కు పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు .మన పార్టీ లో ఉన్న ప్రతి ఒక్కరినీ కలసి చర్చించుకొని మనమందరం కలిసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రణాళిక బద్ధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె కోరారు. రాష్ట్రంలో అధికార వైసిపి పార్టీ ప్రజా వ్యతిరేక పాలనను గద్దె దించేందుకు , ప్రతి ఒక్కరూ ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తారని ఆశిస్తున్నామని ఆమె కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ప్రతి కార్యకర్త కు పార్టీ అండగా ఉంటుందని ఆమె బరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి

**కడప మేజర్ న్యూస్ :** తెలుగు టెలివిజన్ రంగంలో తిరుగులేని ఛానల్ గా రాణిస్తున్న జీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రతి ఆదివారం అదిరిపోయే ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న,ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో మాత్రమే!. గత ఆదివారం ప్రసారమైన సూపర్ జోడీ మొదటి ఎపిసోడ్ నవ్వులు, భావోద్వేగాలు, అదిరిపోయే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించింది. ఫిబ్రవరి 4న రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్ తో జీ తెలుగు ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుంది. మొదటి ఎపిసోడ్ లాగే రెండో ఎపిసోడ్ కూడాప్రతిభ, అందం, వినోదంసమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది.

## చాట్ల సుబ్బమ్మ మృతికి రెడ్యం సోదరులు సంతాపం

### మాకు అత్యంత ఆప్తులైన సుబ్బమ్మ మరణం బాధాకరం : రెడ్యం సోదరులు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామ పంచాయతీ దళిత వాడకు చెందిన చాట్ల సుబ్బమ్మ (80) మృతి అత్యంత బాధాకరం అని, వారి కుటుంబం మాకు అత్యంత ఆప్తులని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు ఆవేదన వ్యక్త పరిచారు. చాట్ల సుబ్బమ్మ గురువారం ఉదయం మరణించడం తో రెడ్యం సోదరులు వారి స్వగృహం లో ఆమె మృత దేహం పై పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్త పరిచారు. వారి కుమారుడు ఉపాధ్యాయులు చాట్ల జయరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. సుబ్బమ్మ జీవితాంతం రెడ్యం కుటుంబం తో ఉన్నారని ఆమె మరణాన్ని తాము జీర్ణించు కోలేకున్నాం అని రెడ్యం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు దాసరి బాల యాదవ్, అప్పనపల్లె జయరాజు, చాట్ల సుబ్బయ్య, చాట్ల రాజశేఖర్,నేలటూరు విజయ్, చాట్ల భాస్కర్, చాట్ల పాలయ్య, డీకాల గురువయ్య, దుంపలగట్టు తిరుపాల్, చాట్ల వెంకట సుబ్బయ్య, చాట్ల ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలి

## పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానం – శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్..



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక రిమ్స్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐ పి బిల్డింగ్ 3వ ఫ్లోర్ క్లినికల్ లెక్చర్ గ్యాలరీ నందు "శాశ్విత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో.. పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై.. రిమ్స్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ ఎం వోలు, హెచ్ఓడిలు, హెడ్ నర్సులు, మినిస్ట్రియల్ స్టాఫ్ తో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందివ్వడం జరుగుతుందని అన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల (పార్టీస్ ) మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమైనదన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ.. రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా (పబ్లిక్ యూటీలిటీ సర్వీసెస్ ) రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ యొక్క నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు.. సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గలా వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్ లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అయితే లోక్ ఆధాలతో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్ లో పరిష్కరించు కోవచ్చన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్లోక్అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు.

**పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా.. పరిష్కారం కాదగిన ప్రజా ప్రయోజిత సేవల వివరాలు**

1. రవాణా సేవలు: రోడ్డు, రైల్వే నీటి మరియు విమాన సేవలకు సంబంధించి ప్రయాణీకులు తరలింపు, సరుకుల రవాణా సేవలు. 2. పోస్టల్, టెలిగ్రామ్ టెలిఫోన్ సేవలు. 3.పవరు, విద్యుత్ (ఎలక్ట్రిసిటీ) మరియు నీటి సరఫరా సేవలు. 4. మునిసిపాలిటి, గ్రామ పంచాయతీల సేవలకు సంబంధించి.. మురుగునీటి కాల్వల నిర్వహణ, ప్రజా సౌకర్యముల ఏర్పాటు లాంటి సేవలు. 5. ప్రజా ఆరోగ్యం వైద్య చికిత్సా కేంద్రములకు సంబంధించి.. ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ సేవలు. 6. భీమా రంగానికి సంబంధించి... జీవిత భీమా మరియు సాధారణ భీమాలు ప్రభుత్వ మరియు ప్రవేట్ రంగాలలో జీవిత భీమా, వాహన భీమా, పంటల భీమా, గృహ భీమా మొదలుగు సేవలు 7. బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు. 8. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు. 9. విద్య, విద్యాసంస్థలకు సంబంధించి.. ప్రభుత్వ మరియు ప్రవేట్ విద్యా సంస్థల సేవలు. 10. స్థిరాస్తి వ్యాపారము (రియల్ ఎస్టేట్): ప్లాట్స్, గృహ నిర్మాణ సేవలు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జివి రామా దేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ సూరేశ్వర్ రెడ్డి, ఆర్ ఎం వోలు, హెచ్ఓడి లు, హెడ్ నర్సులు, మినిస్ట్రియల్ స్టాఫ్ పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు..



# సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు రిషి స్కూల్ ఎదురుగా కొలువై ఉన్నటు వంటి శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారంలో స్వామి వారు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామి వారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకంసహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి మరియు ప్రత్యేక అలంకారంలో స్వామివారు కనువిందుగా దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భక్తులు ఎంతో నమ్మకంతో ఈ ఆలయానికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని వాటిలో భాగంగానే ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్ర మాలు భక్తుల సహాయ సహకారాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరంఆలయనిర్వాహకులుఏర్పాటు చేసినటువంటితీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవనిర్వాహకులు,అన్నదానఉదయదాతలు,భక్తులుపాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు ఉపశమనం ఉపశమన్న చర్యలేవి

## – ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేతన జీవులకు ఉపశమన్న చర్యలేమి కల్పించలేదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బడ్జెట్లో పన్నుల స్లాబుల విధానంలో ఎటువంటి మార్పులు చేయకపోవడం బాధాకరమన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో ఉద్యోగుల వ్యాయాలు కూడా ఇటీవల కాలంలో ఎక్కువగా పెరిగాయన్నారు. వీటిని పరిగణలోనికి తీసుకుని పన్ను పరిధిని పెంచి ఉంటే వారికి కొద్దిగా ఉపశమనం లభించేదన్నారు. ఈ బడ్జెట్ వల్ల ముఖ్యంగా మన రాష్ట్ర ఉద్యోగులు తీవ్ర ఆవేదనతో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు పి ఆర్ సి లో సరైన ఫిట్మెంట్ ఇవ్వకపోవడం మరోవైపు కేంద్ర ప్రభుత్వం పన్నుల స్లాబ్ ను పెంచకపోవడం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.

# తాను తిరిగి ఎమ్మెల్యేగా గెలబోతున్నానని ఓర్వలేక టిడిపి నిరాధార ఆరోపణలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తాను తిరిగి ఎమ్మెల్యే గా గెలబోతున్నానని ఓర్వలేక టిడిపి ప్రొద్దుటూరు నాయకులు తనపై నిరాధార ఆరోపణలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తాను 40,000 మెజారిటీతో గెలుస్తానని, ఈ విషయం జీర్ణించుకోలేకనే టిడిపి నాయకులు తనపై రోజూ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని స్పష్టం చేశారు.తానుఇటీవలఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ భవన నిర్మాణానికి, భవన నిర్మాణ కార్మికుల యూనియన్ భవన నిర్మాణానికి, సగర, నాయీ బ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి సహాయం చేస్తే అది తాను అవినీతి, అక్రమాల నుండి, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించి సంపాదించానని టిడిపి నాయకులు మాట్లాడటం అవివేకమన్నారు. కేవలం తన అన్న రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి సంపాదించిన డబ్బు నుంచే తాను సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు. తాను ప్రజలను మోసం చేసి వుంటే రానున్నఎన్నికలలోతనకుఓటేయరాదనిప్రజలకు పిలుపునిచ్చారు. 25 సంవత్సరాలు ఎమ్మెల్యేగావున్నవరదరాజులరెడ్డిఏవిధంగాఇన్నిఆస్థులుసంపాదించారో తెలపాలన్నారు. టికెట్ కోసం టిడిపి నాయకులు తన పై దుర్భాషలాడటం సరికాదన్నారు.



# ప్రభుత్వానికి ప్రజలకు వారధి పాత్రికేయులే

## – మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వానికి ప్రజలకు వారధి పాత్రికేయులే అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి రోజు ఎక్కడ ఏ చిన్న అభివృద్ధి కానీ, అవినీతిగానిజరిగినా అది ప్రజలకు చేరే మార్గం మీడియానే అని వివరించారు. మీడియా వారిపై అనవసర నిబంధనలు విధించడం సరికాదని, జనవరి 31న ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి మీడియా ను అనుమతించక పోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏనాడు మీడియాతో మాట్లాడరని, అదేవిధంగా ఎమ్మెల్యే లు అనుసరిస్తున్నారన్నారు. బిసి మహిళను మున్సిపల్ ఛైర్మన్ గా నియమించి అధికారం మొత్తం ఎమ్మెల్యే రాచమల్లు, వైస్ ఛైర్మన్ బంగారు ముని రెడ్డి చేతులలో వుంచుకున్నారని, బిసికి చెందిన ఎమ్మెల్సీ కి కూడా ప్రొద్దుటూరు లో స్వేచ్ఛ లేదన్నారు. ప్రొద్దుటూరులో కౌన్సిల్ సమావేశానికి మీడియా ను అనుమతించని విషయాన్ని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, అమీర్ బాషా, మాజీటిడిపిపట్టణాధ్యక్షులుఘంటసాలవెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# యలవల హరికిషన్ మృతి అత్యంత బాధాకరం

## హరికిషన్ మృతికి రెడ్యం సంతాపం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు యలవలి హరికిషన్ (45) మృతి అత్యంత బాధాకరం అని, ఎంతో భవిష్యత్ ఉండి, అత్యున్నత స్థాయి కి ఎదగాల్సిన హరికిషన్ అతి చిన్న వయస్సులో మరణించడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్త పరిచారు. హరికిషన్ ఆకస్మికంగామృతిచెందడం తో తెదేపా జిల్లా మాజీ ఉపాధ్యకులు, ప్రముఖ న్యాయవాది, రామిశెట్టి శ్రీనివాసులు (ఆర్.శీను )తో కలిసి హరికిషన్ స్వగృహం లో గురువారం మృత దేహం పై పూల మాల వేసి ఘన నివాళి అర్పించి, సంతాపం వ్యక్త పరిచారు. వారి కుటుంబం సభ్యులను ఓదార్చి, ధైర్యంచెప్పారు.మంచిమనిషినిగర్వి, ఆర్య వైశ్యలలో ఉత్తముడు హరికిషన్ మృతి బాధాకరం అని రెడ్యం ఆర్. శీను లు ఆందోళన వ్యక్త పరిచారు.